ChimataMusic.com
Patha Patala Parnasala

# అణువు అణువున వెలసిన దేవా.. కనువెలుగై మము నడిపించ రావా

చిత్రం: మానవుడు-దానవుడు (1972)

పాడినవారు: బాలు

సంగీతం: అశ్వద్ధామ

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

అణువు అణువున వెలసిన దేవా.. కనువెలుగై మము నడిపించ రావా

అణువు అణువున వెలసిన దేవా..

చరణం 1:

మనిషిని మనిషే కరిసే వేళ.. వేషం విషమై కురిసే వేళ

నిప్పును మింగి.. నిజమును తెలిపి.. చల్లని మమతల సుధలను చిలికి..

అమరజీవులై వెలిగిన మూర్తుల

ఆ ఆ ఆఆ ఆ.. ఆఆఆ ఆ ఆఆ ఆఆఆ ఆ

ఆ ఆ ఆ..ఆ ఆ ఆ..ఆ

అమరజీవులై వెలిగిన మూర్తుల..

అమృతగుణం మాకందించరావా

అమృతగుణం మాకందించరావా

అణువు అణువున వెలసిన దేవా.. కనువెలుగై మము నడిపించ రావా

అణువు అణువున వెలసిన దేవా..

చరణం 2:

జాతికి గ్రహణం పట్టిన వేళ.. మాతృభూమి మొర పెట్టిన వేళ

స్వరాజ్య సమరం సాగించి.. స్వాతంత్ర్య ఫలమును సాధించి..

ధన్యచరితులై వెలిగిన మూర్తుల

ChimataMusic.com Patha Patala Parnasala

ఆ ఆ ఆఆ ఆ.. ఆఆఆ  ఆ ఆఆ ఆఆఆ ఆ

ఆ ఆ ఆ..ఆ ఆ ఆ..ఆ

ధన్యచరితులై వెలిగిన మూర్తుల..

త్యాగనిరతి మాకందించరావా

త్యాగనిరతి మాకందించరావా

అణువు అణువున వెలసిన దేవా.. కనువెలుగై మము నడిపించ రావా

అణువు అణువున వెలసిన దేవా..

చరణం 3:

వ్యాధులు బాధలు ముసిరే వేళ.. మృత్యువు కోరలు సాచే వేళ

గుండెకు బదులుగా గుండెను పొదిగి.. కొనవూపిరులకు ఊపిరులూదీ..

జీవనదాతలై వెలిగిన మూర్తుల

ఆ ఆ ఆఆ ఆ.. ఆఆఆ  ఆ ఆఆ ఆఆఆ ఆ

ఆ ఆ ఆ..ఆ ఆ ఆ..ఆ

ChimataMusic.com

జీవనదాతలై వెలిగిన మూర్తుల..

Patha Patala Parnasala

సేవాగుణం మాకందించరావా

సేవాగుణం మాకందించరావా

అణువు అణువున వెలసిన దేవా.. కనువెలుగై మము నడిపించ రావా

అణువు అణువున వెలసిన దేవా..